విశాలాంధ్ర
అనకాపల్లి
ఆదివారం 1, జూన్ 2025

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర - చోడవరం: ప్రజా సంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన ఫించన్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు పంపిణీ చేశారు. పట్టణంలోని ద్వారకానగర్, అన్నవరం, ఎడ్లవీధి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే, ఎం.పి.డి.ఒ ఆంజనేయులు కలసి తిరిగి ఫించన్లు పంపిణీ చేశారు. ఒకటవ తారీఖు ఆదివారం కావడం తో ఫించన్లు పంపిణీ వేగవంతం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి. గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), ఈ.ఒ.ఆర్డి ఒ.మహేష్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు గూనూరు మల్లు నాయుడు, దేవరపల్లి వెంకట అప్పారావు, వార్డు సభ్యులు తానారం శ్రీనివాసరావు, సకురు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా

హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - నక్కపల్లి: పాయకరావుపేట నియోజకవర్గంలో ఆడపడుచుగా ఆదరించి అత్యంత మెజార్టీతో గెలిపించిన నా పుట్టినిల్లుని తను తన కుటుంబ సభ్యులు ఏనాడు మర్చిపోమని ఆదరించిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తానని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర బాబ్జి తోపాటు మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ, తుమ్మల వెంకటరమణ, దివాణం, గోవిందు, తదితరులు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న సగానికి సగం మందికి పింఛన్లను ఆమె చేతుల మీదుగా స్వయంగా వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అట్టహాసంగా అందజేశారు. ఒక్క నక్కపల్లి మండలంలోని 11956 మందికి సుమారు ఐదు కోట్ల రూపాయలు పింఛన్ సొమ్ము అందజేస్తున్నామంటే దాన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎంత బాధ్యతగా పనిచేస్తుందో గుర్తించాలని అన్నారు. పేదవాళ్లకు కడుపునిండా అన్నం పెట్టాలని ముఖ్యమంత్రి ఆలోచన పాయకరావుపేట వరకు చేరిందని, 60 లక్షలతో అన్న క్యాంటీన్ కి శంకుస్థాపన చేశామని భవిష్యత్తులో నక్కపల్లి యాభై పడక ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. జూన్ 15వ తేదీ నాటికి ఎంతమంది పిల్లలు చదివితే అంత మందికి అమ్మఒడి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టనున్నారని ఆ విధంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో భవిష్యత్తులో 20000 మందికి ఉద్యోగ అవకాశాలు రామన్నయని, అందుకు ఇప్పటినుంచే ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేస్తున్నామని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామిక హబ్ గా తయారు కానున్నదని, అందులో నక్కపల్లి టౌన్షిప్‌గా మారబోతుందని, లక్షలాదిమంది ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక మందికి శిక్షణ ఇవ్వబోతున్నామని, నెల రోజుల్లో అన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేసి వారి అర్హతను బట్టి శిక్షణ ఇస్తామని మంత్రి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేకేటి రాజారావు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపిటిసి బచ్చల రాజు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాద్, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమల కంటి అబద్దం, చించెలువు పద్దు, యాలవరహాలు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, గొర్ల రాజబాబు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, మద్దూరి నారాయణరావు, రాష్ట్ర యువ నాయకులు గుర్రం రామకృష్ణ, విలియం కేరి, కొప్పిశెట్టి బుజ్జి, అల్లు నరసింహమూర్తి, కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శిథిల స్థితిలో కోనాం ప్రాజెక్టు హౌస్

- పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం - లక్ష్మీపురం రోడ్డులో శిథిలస్థితిలో కోనాం ప్రాజెక్ట్ హౌస్ అత్యంత భయానకంగా మారింది. చీడికాడ మండలం కోనాం రిజర్వాయరు నిర్మాణ సమయంలో అధికారులు బస చేసేందుకు అప్పటి నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.ప్రసాదరావు చేతుల మీదుగా 1977లో చోడవరంలో కోనాం ప్రాజెక్ట్ (గెస్ట్) హౌస్ ప్రారంభించారు. రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయిన అనంతరం చోడవరంలో అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అనధికారులు బస చేసేందుకు నాడు నీటిపారుదల శాఖ నిర్వహణలో అత్యంత శోభాయమానంగా ఓ వెలుగు వెలిగింది. ప్రాజెక్ట్ (గెస్ట్) హౌస్‌కు బిల్లులు చెల్లించని కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. నిధుల లేమితో నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, విద్యుత్ బిల్లులు చెల్లించలేక ప్రాజెక్టు (గెస్ట్) హౌస్ నిర్వహణ మరుగున పడింది. సుమారు రెండు దశాబ్దాలుగా నిర్వహణ కొరవడడంతో, భవనాలు శిథిల స్థితికి చేరుకుని, కోనాం ప్రాజెక్టు (గెస్ట్) హౌస్ అసాంఘిక కార్యకలాపాలు, విష సర్పాలకు ఆవాసమయింది. ఆనాడు అతిథ్యం పొందిన పాలకులు, అధికారులు ప్రాజెక్ట్ (గెస్ట్) హౌస్ పునః ప్రారంభంలో అశ్రద్ధ వహించడంతో చుట్టుపక్కల ప్రజలకు నేడు ఇబ్బందికరంగా, తీవ్ర భయానకరంగా మారింది. చుట్టుపక్కల ఉన్న నివాసితులు ఇళ్లలోకి విషసర్పాలు తరచూ ప్రవేశిస్తుండడంతో చైతన్య నగర్, టీచర్స్ కాలనీ, పి.డబ్ల్యు.డి క్వార్టర్స్ తదితర చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే కోనాం ప్రాజెక్ట్ (గెస్ట్) హౌస్ శిథిల భవనాలను తొలగించి, ప్రజల ప్రాణాలను రక్షించవలసిందిగా ప్రజా, మహిళ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కుట్టుమిషన్ కేంద్రాన్ని ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో వమ్మవరం గ్రామంలో కుట్టుమిషన్ కేంద్రాన్ని ఎంపీడీఓ సత్యనారాయణ పరిశీలించారు. శనివారం ఉదయం కేంద్రంను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లెల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో పర్యటన

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్. చంద్రశేఖర రావు పర్యటించారు. మండలంలోని నామవరం, మంగవరం, గోపాలపట్నం, పెంటకోట గ్రామాలలో పర్యటించి పింఛన్లు పంపిణీ పర్యవేక్షించారు. గోపాలపట్నం, పెంటకోట గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పరిశీలించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు వర్మీ కంపోస్ట్ తయారీ, క్రిపర్స్, వాటర్, విద్యుత్, తడి - పొడి చెత్త వేరు చేయుట, ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై, పలు అంశాలపై సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కొండారావు, మల్లికార్జున చారి, నాగమణి, టీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిపోల వద్ద రేషన్ పంపిణీకి శ్రీకారం



విశాలాంధ్ర - యలమంచిలి: జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ సరుకుల కోసం వినియోగదారులు సమీపంలోని వీధులలో వేచి ఉండే దుస్థితికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. రేషన్ డిపోల ద్వారా సరుకులను కార్డుదారులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 15 రోజులపాటు తమకు అనుకూలమైన సమయంలో రేషన్ డిపోకు వెళ్లి సరుకులు తీసుకునే వెసులుబాటును కల్పించింది. ఇప్పటికే యలమంచిలి మండలంలో డీలర్లు తమ ఎలక్ట్రానిక్ కాటాలను ఈ పోస్ యంత్రాలను తాసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి అధికారుల వద్ద సక్రమంగా పనిచేస్తున్నది లేనిది పరిశీలించుకున్నారు. యలమంచిలి మండలంలో 40 రేషన్ డిపోలు ద్వారా 21 వేల 299 మంది కార్డు దారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నారు. ఆదివారం ఉదయం మండలంలోని అన్ని డిపోల వద్ద స్థానిక కూటమి నాయకుల చేతుల మీదుగా రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రేషన్ డీలర్లు తెలిపారు.

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

రెవెన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా

విశాలాంధ్ర - అనకాపల్లి: గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా తెలిపారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం అమలుపై డివిజను స్థాయి కమిటీ సమావేశం శనివారం రెవిన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 ను కఠినంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం లింగనిష్పత్తి 1000మంది బాలురు, 972 బాలికలుగా ఉందని, లింగ నిష్పత్తి సమానంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. డివిజనులో పారిశ్రామిక, గిరిజన, మత్స్యకార, మైదాల ప్రాంతాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల వారీగా లింగ నిష్పత్తి నివేదికలు తయారు చేయాలన్నారు. ఆయా ప్రాంతాలకు తగినట్లుగా ప్రచారం, అవగాహనా కార్యక్రమాలు రూపొందించుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. సచ్చంధ సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయుటకు పోలీసు, శిశు సంక్షేమ, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించుటకు, ఎక్కడైనా లింగ నిర్ధారణ జరిగితే తెలియజేయుటకు అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంక్షేమ పోలీసులు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. బాలికలను కాపాడుకోవాలని, వారిపై వివక్ష చూపకూడదని తెలిపారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. ఏ లేబరేటరీగాని, స్కానింగ్ కేంద్రం గాని గర్భస్థ పిండం లింగాన్ని తెలిపే ఉద్దేశ్యంతో చేయరాదని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశు వు అని తెలిసి గర్భస్రావాలు చేయించడం వంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. ఆడపిల్ల విలువ కట్టలేనిదని ఆడపిల్ల రక్షణ బాధ్యత మనదే అని అన్నారు. ఎఎన్ఎమ్, ఆశాలు గృహ సందర్శనాల ద్వారా ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియ జేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషను అధికారి కమిటీ కన్వీనరు డా. కె. చంద్రశేఖర దేవ్,టౌన్ పోలీసు ఎస్.ఐ. డి.ఈశ్వరరావు, సుమిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డి.వీర భద్రరావు, ఎమినెంట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి డి. అన్నపూర్ణ, దిశ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి ఎం. అశ్విని హాజరయ్యారు.

2న కృష్ణదేవిపేటలో 1000 మందితో యోగా ప్రదర్శన

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర - గొలుగొండ: యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా జూన్ 2న తేదీ సోమవారం నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో పర్యాటక ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద వేయి మందితో జిల్లా స్థాయి యోగా ప్రదర్శన నిర్వహిస్తున్నన్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి యోగాంధ్ర-2025 కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అనకాపల్లి లోకసభ పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గం పరిధిలో గల నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన అధికారులతో పాటు యోగాపట్ల ఆసక్తి ఉన్నవారంతా ఈ ప్రదర్శనలో పాల్గొనాలని తెలిపారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొనాలని ఆమె కోరారు. వేదిక, పిఏ సిస్టం, పచ్చ రంగు తివాచి, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, మంచినీరు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేసి వచ్చిన ప్రజలకు ఎలాంటి సౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యొగా కార్యక్రమంపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచార కల్పించాలని, కార్యక్రమానికి సంబంధించి ప్రజలలో అవగాహన కలిగించుటకుగాను వివిధ అంశాలలో పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయం ఉద్యోగి 150 మందికి యోగాలో శిక్షణ అందించాలని, వారినందరిని యోగా యాప్ నందు నమోదుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె.లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. మనోరమ, నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, తదితరులుపాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి పెద్దపీట

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మండలంలోని వడ్డాది గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు స్వయంగా పాల్గొని ఆయన చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, అభివృద్ధి మరియు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో గండి బాబ్జి

విశాలాంధ్ర - సబ్బవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని శనివారం పండుగలా నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి నియోజవర్గం ఇన్చార్జ్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు. మండలంలోని మొగలిపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ఇచ్చిన హామీలను తూ.చ.తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. అలాగే బాటజంగాలపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి అరుణ, నాయకులు తమరాన బంగారు నాయుడు, బొండా సత్యారావు, అంగటి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని యువత అలవరచుకోవాలి

విశాలాంధ్ర - చోడవరం: సంస్కార భారతి అనకాపల్లి జిల్లా సర్వ సభ్య సమావేశం ఏ.ఆర్.జి. శర్మ అధ్యక్షతన శనివారం చోడవరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్కార భారతి జాతీయ ప్రతినిధి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పాలకవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. దేశభక్తి, ఆచార సంప్రదాయాలు, విలువలు తో కూడిన జీవన విధానం నేటి తరానికి కళలు ద్వారా అందించాలన్నారు. అనకాపల్లి జిల్లాకు కార్య నిర్వాహక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏ.ఆర్.జి.శర్మ, ఉపాధ్యక్షులు కొమ్మోజు భాస్కర్(అనకాపల్లి), కార్య దర్శి జి.నాగేశ్వర రావు (చోడవరం), సహాయ కార్యదర్శి ఆర్.విశ్వనాథ్, కోశాధికారి సిహెచ్. నాగ భూషణం, పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గాన్ని పలువురు అభినందించారు.

అవ్వా తాతల ఆనందమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-రాంబిల్లి: జూన్ 1న ఆదివారం సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దూళి రంగ నాయకులు అన్నారు. శనివారం రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దూళి రంగనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో ఒకటో తారీఖు ముందే ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ చేయడమనేది దేశ చరిత్రలో ప్రథమమని, పింఛన్లు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగరాజు, టీడీపీ అధ్యక్షులు ధూళి అప్పలనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ ధూళి అప్పారావు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం చిత్ర కళా నిలయం, సంస్కార భారతి సంస్థ ల ఆధ్వర్యంలో డ్రాయింగ్ టీచర్ బి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా చోడవరం ప్రేమ సమాజం లో విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.బద్రి మహంతి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చోడవరం సబ్ రిజిస్ట్రార్ గీతా లక్ష్మి హాజరై చిత్రకళ గొప్పతనాన్ని, ప్రత్యేకతని, ప్రఖ్యాత చిత్ర కారుడు పికాసో లాంటి గొప్పచిత్రకారుల తపన్ని తెలీజేస్తూ చిత్ర కళని ఒక అసాధారణ విద్యగా, వృత్తిగా, ఆదాయ వనరుగా,జీవనోపాధి గా నేటి యువత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని తల్లి తండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి ప్రతినిధి శేఖర్, సంస్కార భారతి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఏఆర్జి శర్మ, సీనియర్ జర్నలిస్టు కోటేశ్వర రావు, కళాకారులు రాజ్ కుమార్, చోడవరం చిత్ర కళా నిలయం వ్యవస్థాపకులు కార్యదర్శి బి.సూర్యానాయణ, ఆర్క్ ప్రసాద్,ప్రేమసమాజం ప్రసాద రాజు,నాగేశ్వర రావు,తెలుగు పండితులు కొండల రావు,నాగ భూషణం,సింగర్ విశ్వనాథ్..డిఫెన్స్ మోహన్ రాజ్ , ఇతర పెద్దలు,తల్లి తండ్రులు పాల్గొన్నారు.

సబ్బవరం టీడీపీ పార్టీలో ముసలం

పైడివాడ అగ్రహారం పంచాయతీలో నేతలు, కార్యకర్తలు పార్టీ పదవులకు రాజీనామా

విశాలాంధ్ర - సబ్బవరం: సబ్బవరం మండలం టీడీపీలో ముసలం ఏర్పడింది. ఈ మేరకు పైడివాడ అగ్రహారం పంచాయితీ ఎంపీటీసీ శీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు, సబ్బవరం మేజర్ పంచాయితీ నేతలు కిల్లి వెంకట సత్యనారాయణ, రౌమాల చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో ఇరువాడ దరి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 వ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు వలన పెందుర్తి నియోజకవర్గంలో చేర్పులు మార్పులు చేశారున్నారు. అప్పట్లో టీడీపీలో ఉన్న పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం గండి బాబ్జిని నియమించిందని, అప్పటి నుంచి పార్టీలో అనేక పరిణామాలు చేసుకుంటున్నాయని, టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను గండి బాబ్జి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారిని అయన పట్టించుకోకుండా తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది స్థానిక నాయకులతో కలిసి పార్టీ పరంగా వాళ్ళే సొంత నిర్ణయాలు తీసుకొని మిగిలిన నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని ఆరోపించారు. సీనియర్ నాయకుల మాటలకు విలువ ఇవ్వకుండా కనీసం వారి యొక్క అభిప్రాయాలను తీసుకోకుండా, ఏ విషయం చర్చించకుండా అయన వర్గీయులు అనుకున్న నిర్ణయాలను అమలు పరుస్తూ కార్యక్రమాలు చేయడం తగదన్నారు. టీడీపీ పార్టీలో వర్గ విభేదాలను సృష్టించిన కొంతమంది నాయకులనే అయన గౌరవిస్తూ మిగతా వారిని అవమానం పరిచే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. తమకు కనీస గౌరవం ఇవ్వకపోవడం వలన మనస్థాపం చెంది టీడీపీ పార్టీకి, టీడీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా పైడివాడ అగ్రహారం గ్రామం నుండి సుమారు 500 మంది కార్యకర్తలు ప్రజలు టీడీపీ పార్టీ సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామా చేసారు. అలాగే మేజర్ పంచాయతీ నుంచి కొంత మంది రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావుకి మెయిల్ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడివాడ అగ్రహారం మాజీ సర్పంచ్ పట్నాల లక్ష్మి, మాజీ ఉపసర్పంచులు బొబ్బరి సత్యారావు, గంగ్రెడ్డి వెంకటరమణ, ఒకటో వార్డు సభ్యులు గొంతిన జగదీష్, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు కోన సత్యానారాయణ, మాజీ వార్డ్ సభ్యులు అక్కిరెడ్డి అచ్చిబాబు, పాల సొసైటీ డైరెక్టర్ గొంతిని పైడిరాజు, కోన కృష్ణ, గ్రామ పెద్దలు బొబ్బరి అమ్మ తల్లి, శ్రీనివాసరావు,అక్కిరెడ్డి అప్పలరాజు, కృష్ణంరాజు, పెచ్చెట్టి అప్పలనాయుడు, మహాలక్ష్మి నాయుడు, గోవిందా, శ్రీను, కండిపిల్లి కృష్ణ, కోన నాగరాజు, భగవాన్, గోవిందా, శివరామకృష్ణ, సాలాపు అప్పారావు, మదక పైడిరాజు, శ్రీను, నాగరాజు, బండ కనకరాజు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాలిశెట్టి

విశాలాంధ్ర- సబ్బవరం: వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైయస్సార్సిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీ, లగిశెట్టిపాలెం గ్రామానికి చెందిన జిల్లా వైసీపీ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాలిశెట్టి సురేష్ రాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ రాజ్ మాట్లాడుతూ నా పైన ఎంతో నమ్మకంతో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతను అప్పగించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ,పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ కి,మాజీ మంత్రి వర్యులు అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ కి,రాష్ట్ర పొలిటికల్ ఎండ్వైజర్ కమిటీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు కి, అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త కరణం ధర్మ శ్రీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన అంకిత భావంతో పనిచేస్తానని 2029 లో వైఎస్ జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపే ధ్యేయంగా పనిచేస్తాననీ ఈ సందర్భంగా పాలిశెట్టి సురేష్ రాజ్ తెలిపారు

అభివృద్ధికి ప్రజలు సహకారాన్ని అందించాలి

హోం మంత్రి "అనిత"

విశాలాంధ్ర - నక్కపల్లి: పరిశ్రమల కోసం ఏపీఐఐసీకి భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో భాగంగా అన్ని సదుపాయాలతో లే -అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హెూం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎపిఐఐసి, రెవిన్యూ అధికారులు, డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాలకు చెందిన నిర్వాసితులతో పాటు సర్పంచ్ లు, నాయకులతో ముందుగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గింజల లక్ష్మణరావు, శ్రీనివాసరావు, కాళ్ల శ్రీను, తల్లా భార్గవ్, గంటా తిరుపతిరావు, పిక్కి రాంబాబు, కోదండరావ్, తాతయ్యల తోపాటు పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లు పాల్గొని నిర్వాసితులకు సంబంధించిన వారి సమస్యలను ముందుగా తెలియజేశారు. సమావేశంలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా విశాలమైన సాగరతీరం, జాతీయ రహదారి కలిగి పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో అనుకూలం గా ఉందన్నారు. జిల్లా లో బల్క్ డ్రగ్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణలో నిర్వాసితులైన ప్రజలకు బోధిగలం గ్రామ%శీ% వద్ద 151 ఎకరాల విస్తీర్ణం లో అన్ని సదుపాయాలతో లే-అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి అయిదు సెంట్లు స్థలం, ఇల్లు కట్టుకొనుటకు తొమ్మిది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 693 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తున్నామని, 209 కోట్లతో లే-అవుట్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లే-ఔట్ లో పాఠశాల,అంగన్వాడీ, కమ్యూనిటీ హాల్, ఆట స్థలం తదితర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసిత గ్రామాలలో 289 మంది చదువుకున్న యువత ఉన్నట్లు గుర్తించడమైందని, వారికి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలతో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. నిర్వాసిత గ్రామాల సర్పంచులు, నాయకులు వారి గ్రామాలలో గల సమస్యలు తెలియజేయగా, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా లో టాయ్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, దాని ద్వారా 25వేల మంది మహిళలకు ఉపాధి వస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో 80 వేల కోట్ల రూపాయలతో రెండు భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2010 సంవత్సరంలోనే భూసేకరణ చేయడం జరిగిందని, నిర్వాసితులకు అందజేసే ప్యాకేజీ వివరాలు తెలియజేయడం జరిగిందని, నిర్వాసితులకు అన్ని సదుపాయాలతో పెద్ద బోధిగలం గ్రామం వద్ద కాలనీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ భూసేకరణ విషయమై పూర్తిస్థాయిలో పరిశీలించిన హెూంమంత్రి అనిత పరిశ్రమల విషయమై ప్రజల్లో ఎటువంటి సందేహాలు ఏర్పడకుండా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, వారిని చైతన్య పరచాల్సిన అవసరం పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎల్ పురం గ్రామంలో 85 సర్వే నెంబర్లు జరిగిన సర్వే హెచ్చుతగ్గులు ఉన్నాయని, తక్షణమే రీ సర్వే చేయించాలని మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మంత్రి సర్వే చేసేటట్లు అధికారులు ఆదేశించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు ఆధ్వర్యంలో దొంకాడలో జరిగిన దళితులపై దాడి విషయమై న్యాయం చేయాలని మంత్రి కలెక్టర్ ల ఎదుట బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. స్పందించిన మంత్రి న్యాయం జరుగుతుందని చెబుతూ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ కు ఆదేశించారు. ఇప్పటికే విచారణ చేపట్టామని తప్పు చేసిన వారు వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి, కలెక్టర్ లకు తెలియజేశారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ తో పాటు ఉపమాక జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని దాని విషయంలో చర్యలు చేపట్టాలని, నక్కపల్లి వారపు సంతకు నిధులు వేగవంతంగా మంజూరు చేయాలని కోరగా స్పందించిన మంత్రి కలెక్టర్ సంత అభివృద్ధికి 50 లక్షలు మంజూరు చేశామని చెబుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిఎస్పి శ్రీనివాస్ కు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వివి రమణ, ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, ఏపీఐఐసీ జడ్ ఎం, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, పంచాయతీరాజ్, రెవిన్యూ అధికారులు,తహసీల్దార్ ఆర్. నరసింహమూర్తి ,ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు ,డీటీలు నారాయణరావు ,సత్యనారాయణ ,ఏపీఐఐసీ అధికారి రవికుమార్, ఎలక్ట్రికల్ ఈ ఈ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ, పంచాయితీ సిబ్బందికి యోగ శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా చోడవరం మండల కేంద్రం నందు మే 27నుండి 31 వరకు పంచాయి తీ, సచివాలయ సిబ్బందికి యోగశిక్షణ అందజేసినట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. యోగా గురువు పి.సతీష్, నలుగురు మాస్టర్ ట్రైనీలచే అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది కి యోగ ట్రైనింగ్ గంగా ఫంక్షన్ హాలు నందు నిర్వహించబడింది అన్నారు. మండల స్థాయి ట్రైనింగ్ పొందిన ట్రైనర్ లు సచివాలయం స్థాయిలో రిజిస్టర్ అయిన వారికి తేది మే 03 నుండి మూడు విడతలు గా ప్రతి ట్రైనర్ 150 మంది గ్రామస్థులకు శిక్షణ అందజేశామన్నారు. 5 రోజులు ట్రైనింగ్ నందు ప్రభుత్వము నిర్దేశించిన యోగాసనములు, ప్రాణాయామము ధ్యానము ల యందు శిక్షకులు శిక్షణ పొందినారు. 5 వ రోజు యోగశిక్షణ అనంతరం చోడవరం మెయిన్ రోడ్డు నందు ర్యాలీ నిర్వహించి కొత్తూరు జంక్షను లో మానవ హారము ఏర్పడి ప్రజలందరకు యోగాంధ్ర యోగశిక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏం.పి.డి.ఓ. వి.వి.ఎం. జే.ఆంజనేయులు, ఈ.ఓ పి.ఆర్ డి. ఓ.మహేష్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి నారాయణ రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ ఏ.పీ.ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతో పంటలు సాగు

- అనకాపల్లి జిల్లా డిఏఓ మోహన్‌రావు

విశాలాంధ్ర- సబ్బవరం: రైతులు పంటల సాగులో వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని అనకాపల్లి జిల్లా డి ఏ ఓ మోహన్ రావు తెలియజేశారు. మండలంలోని నారపాడు, అమరతపురం గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారతీయ వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి ఆధ్వర్యంలో శనివారం వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమానికి డీఏవో మోహన్ రావు విచ్చేసి భారత్ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ మరియు రైతులు తొలకరిలో చేపట్టవలసిన యాజమాన్య చర్యలు గురించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే భూసార పరీక్ష యొక్క విశిష్టత వివరించడం జరిగింది. డిహెచ్ఓ ప్రభాకర్ రావు పాల్గొని ఉద్యాన పంటల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రాజ్ కుమార్ కృషి విజ్ఞాన కేంద్రం కొండేంపూడి సమన్వయకర్త

మాట్లాడుతూ రైతులు పురుగులు మరియు తెగుళ్ల నివారించడంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలా వివరించడం జరిగింది. కార్యక్రమంలో డా.ఎ సౌజన్య, కృషి విజ్ఞాన కేంద్రం కొన్నెంపూడి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం సత్తిబాబు డాక్టర్ ఏ సౌజన్య మరియు డాక్టర్ అండ్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల

విశాలాంధ్ర -సబ్బవరం : మండలంలోని పెదగొల్లల పాలెం గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు

ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కూటమి నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఇందుల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, కర్రి కనకరాజు ,బైలుపూడి దేముడు, గండి దుర్గాప్రసాద్, బంతి కోళ్ల పద్మ,కర్రి నరసింగరావు, సింగంపల్లి శ్రీనివాసరావు, టి.శేఖర్,జెట్టి ప్రసాద్, మంగరాజు మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విజేతకు జవహర్ క్లబ్ అభినందనలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలో 2025 పది పరీక్షలో 590/600 మార్కులు సాధించిన ఆత్రేయపురపు గాయిత్రి చోడవరం జవహర్ క్లబ్ పది వేలు రూపాయలు ప్రోత్సాహకంగా పట్టణ సీఐ అప్పలరాజు చేతుల మీదుగా అందజేసి సత్కరించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోతల ప్రకాష్, పట్టణ సీనియర్ న్యాయవాది మంతా గౌరీ శంకర్, పి. రవీంద్ర, ఎం.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరం రెవెన్యూ డివిజన్ పరిధిలో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నందున అధికారులు వాటిపై నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి టి.సవరమ్మ అన్నారు. శనివారం ఆర్. డి. ఓ కార్యాలయంలో జరిగిన డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ లొట్లపల్లి, మోపాడ జంతువులు , పశువుల సంతల్లో పశువులను హింసాత్మకంగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సంతకు లైసెన్స్ లేకపోయిన అక్రమంగా సంత నిర్వహిస్తున్నట్లు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ%శీ%లో పశువధ శాల లేకపోయినా పశుమాంస వ్యాపారాలు చేసుకునే%శీ%దుకు లైసెన్సు మంజూరు చేసిన మున్సిపల్ ఆరోగ్య అధికారులుపై విచారణ జరపాలన్నారు. కొత్తవల స మండలం సంతపాలెం లో జరుగుతున్న పశువధ మాంస%శీ% ఎగుమతి చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కొత్తవలస తహశీల్దారును ఆదేశించారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి లో జరుగుతున్న పశువుల అక్రమ రవాణాదారులపై చర్య లు చేపట్టాలన్నారు. దేవాలయాలకు మూడు వందల మీటర్ల వరకు ఎటువంటి జంతుబలులు జరగకుండా చూడాలని దేవాలయాల వద్ద జంతు బలులు జరగకుండా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నతనం నుండి విద్యార్థుల్లో జంతువుల పట్ల జాలి, దయ, ప్రేమ కలిగించటానికి పాఠశాలల్లో కైండ్ నెస్ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు.ఆంధ్ర ప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య వారు రూపొందించిన గోమాత చిత్ర పటంతో కూడిన క్యాలండర్లను కమి చేపట్టాలన్నారుటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జీవబంధు లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ విజయనగరం డివిజన్ లోని అన్ని మండలాల్లో మండల స్థాయి జంతు సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో ఆవులను చంపి మాంసం విక్రయిస్తున్న కసాయి వారిపై కేసులు నమోదు చేయాలని, లోట్లపల్లి సంత నుండి విజయనగరం వరకు మరియు కొత్తవలస వరకు మెయిన్ రోడ్డుపై పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేయాలని కోరారు. అలమండ ,మోపాడ పశువుల సంత యాజమాన్యం పై చర్యలు చేపట్టాలని ఆర్. డి. ఓ.ను కోరారు. విజయనగరం పట్టణంలో పశువులు చంపి మాంసం విక్రయిస్తున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఆరికతోట మోహనరావు, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టరు డా. ధర్మారావు , పి. అనురాధ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె. చంద్ర శేఖర్ రావు, జామి, కొత్తవలస తహశీల్దార్, లు ,విజయనగరం డిప్యూటీ తహశీల్దార్ సూర్య కుమార్, ఆర్.డి.ఓ కార్యాలయం పరిపాలనా అధికారి శ్రీనివాసరావు, ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బి.రేవతి, రాష్ట్ర గో సంరక్షణ సమాఖ్య కార్యదర్శులు కెవిఆర్. సత్యనారాయణ, వుజ్జూరి ఝాన్సీ , డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సభ్యులు చెన్న తులసి, పొడుగు సత్య, వేమల యమున, చెన్న హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూముల సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే మురళీమోహన్

విశాలాంధ్ర -రాజాం: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రాజాం మండలం వీఆర్ అగ్రహారంలో వయో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఇనాం భూములు సమస్యలను ఈ ప్రభుత్వ హయాంలో సమస్యను పరిష్కరించి, పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. గ్రామంలో గతంలో 15 లక్షల రూపాయలు రోడ్లకు మంజూరు చేశామని మరో అదనంగా బీటి రోడ్డుకు 20 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో

సుమల వెంకట మన్మథరావు,గురవాన నారాయణ రావు,వంగా వెంకటరావు, దుప్పల పూడి శ్రీను, మాడుగుల జయరాం, అప్పలనాయుడు, హరి, దూబ ధర్మారావు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు తదితర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు శ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు శ్రీకృష్ణ స్వాముల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ గుండాలమ్మ పైడమ్మ పేరంటాలు,అలాగే శ్రీ కృష్ణ స్వామిల వారి ఆలయాలతో పాటు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినని గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడులు గ్రామస్తులు తెలిపారు. 1వ తేదీన ఆదివారం ఉదయం నుండి గణపతి పూజతో పాటు,పూజాధి



కార్యక్రమాలు, అగ్ని ప్రతిష్ట హెూమాలు,కలిశా ప్రతిష్ట, జలాధివాసం, క్షీరాధివాసం జరపబడునని అన్నారు.అలాగే సాయంత్రం 4 గంటల నుండి కలిశాలు ఊరేగింపు జరుపబడునని, జాకేరు వారిచే తప్పుడు గుళ్ళు రైవాడ వారి వారిచేచిడతలు,నిర్వహించబడిననిఅన్నారు. అలాగే 2వ తేదీన సోమవారం ఉదయం 6గంటల నుండి పూజా కార్యక్రమంలు 9గంటల నుండి శ్రీ కృష్ణా రుక్మిణి కళ్యాణం,మధ్యాహ్నం12 గంటల నుండి భారీ అన్న సమరాధన నిర్వహించబడినని తెలిపారు.అలాగే సాయంత్రం 6 గంటల నుండి బాలు రైడర్స్ విశాఖవారితో పల్సర్ బైకు ఝాన్సీ పొట్టి రమేష్ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం కడు రమ్యంగా నిర్వహించబడునని తెలిపారు.అలాగే రాత్రి 11 గంటల నుండి అర్జాపురం వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చరిత్ర పాట రూపంలో నిర్వహించడంజరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

సారారహిత జిల్లాగా విజయనగరం: జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: జిల్లా ఆబ్కారీ శాఖ అందించిన సమాచారం మేరకు జిల్లాలోని అన్ని గ్రామాలను, మండలాలను సారారహితంగా గుర్తించి విజయనగరం జిల్లాను సారారహిత ప్రాంతంగా ప్రకటిస్తూ నవోదయం కమిటీలో తీర్మానం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. జిల్లాలో నాటుసారా తయారీ గ్రామాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో తయారీలో నిమగ్నమై వున్నవారిని, పాత ముద్దాయిలను గుర్తించి బైండోవర్ చేయడం, నాటుసారీ తయారీకి సహకారం అందిస్తున్న బెల్లం వర్తకులను బెల్లం సరఫరా చేయకుండా నిరోధించడం, ఆయా గ్రామాల్లో ప్రజల్లో నాటుసారా వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా జిల్లాలో సారా తయారీని పూర్తిగా నిరోధించగలిగామని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ జరగకుండా ఎక్సైజ్ శాఖ నిరంతరం ఆయా ప్రాంతాలపై నిఘా వుంచుతుందని పేర్కొన్నారు. నవోదయం 2.0 అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సారారహిత జిల్లాగా రూపొందించేందుకు చేపట్టిన చర్యలపై ఆశాఖ జిల్లా పర్యవేక్షణాధికారి బి.శ్రీనాధుడు వివరించారు. జిల్లాలో సారా తయారీ చరిత్ర కలిగి వున్న గ్రామాలు, వ్యక్తులను గుర్తించి వారి జాబితాను రూపొందించామని వారందరినీ బైండోవర్ చేశామన్నారు. జిల్లాలోని 27 మండలాల్లో 771 రెవిన్యూ గ్రామాల పరిధిలో 26 సారా ప్రభావతి గ్రామాలను గుర్తించామని, 414 పాత ముద్దాయిలను, 26 మంది బెల్లం వర్తకులను గుర్తించి బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనాధుడు తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.వి.వి.ఎస్.బాబ్జీరావు, సహాయ సూపరింటెండెంట్ దొర, స్పెషల్ బ్రాంచి సి.ఐ. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జిల్లాలోని అన్ని ప్రాంతాల ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.